GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS
MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజీ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 6 | సంచిక : 236 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 12-04-2024 | పేజీలు : 4

ఘనంగా రంజాన్ వేడుకలు..

- దేశ వ్యాప్తంగా ఈద్ ప్రార్థనలు
- పరస్పరం శుభకాంక్షల వెల్లువ
- షబ్బీర్ అలీ ఇంటిలో రేవంత్

టి మీడియా, ఏప్రిల్ 11, హైదరాబాద్ బ్యూరో:

శరీరాన్ని కాదు పాపాన్ని శుభ్రంపజేసుకోవాలి.. ఆహారాన్నే కాదు అపసవ్య ధోరణులనూ ఆపేయాలి.. మనసును చెడు ఆలోచనలకు దూరంగా ఉంచాలి.. అదే ఉపవాసం.. అలాంటిప్రార్థనే దైవ సమ్మతం..” ఇదే రంజాన్ ఇచ్చే సందేశం%శా%తెలంగాణ వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్‌తో పాటు ఇతర పట్టణాల్లో ఈద్-ఉల్-ఫితర్‌ను మతపరమైన ఉత్సాహంతో వైభవంగా జరుపుకున్నారు. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లవిరుస్తోంది. ముస్లింలు ఈద్గాలు, మసీదుల వద్ద ఈద్ ప్రార్థనలు నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇస్లామిక్ పవిత్ర మాసమైన రంజాన్ ముగింపు సందర్భంగా ఈ పండగను జరుపుకుంటారు. ఈ రంజాన్ నెలలో ముస్లింలు తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు నీరు సైతం తీసుకోకుండా కఠినమైన ఉపవాసాన్ని పాటిస్తారు. ఈ నెల చివరి రోటజైన ఈద్-ఉల్-ఫితర్ ను ఈ నెల రోజులు ఉపవాస దీక్షను విరమిస్తారు..

హైదరాబాద్‌లో...

హైదరాబాద్‌లో ఎప్పటిలానే ఈసారి కూడా రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు ముస్లింలు. పాతబస్తీతో పాటు మాసబ్ ట్యాంక్, మిలటరీ గ్రౌండ్స్, మెహదీపట్నం, గోల్కొండ, సికింద్రాబాద్, సంతోష్ నగర్, మదనపేట, మలక్‌పేట తదితర ప్రాంతాల్లో పండగ శోభ కనిపించింది. చారిత్రాత్మక మీర్ ఆలం ఈద్గా, ఇతర ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనాల్లో జనాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మసీదులు ఉన్న ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి ప్రశాంతంగా ప్రార్థనలు చేసేలా పోలీసులు ఏర్పాట్లు చేశారు..

షబ్బీర్ అలీ ఇంట్లో...సీఎం రేవంత్ రెడ్డి

ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్. గురువారం జరిగిన వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఇంటికి వెళ్లారు. ఆయనతో పాటు సికింద్రాబాద్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఉన్నారు. ఈ సందర్భంగా దానంకు షబ్బీర్ అలీ, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. షబ్బీర్ అలీకి, అక్కడున్న ఇతర ముస్లిం పెద్దలకు రేవంత్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరితో కలిసి విందు ఆరగించారు. మరోవైపు రంజాన్ సందర్భంగా ముస్లింలకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే ఈ రంజాన్ పండుగను ముస్లింలందరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

మంత్రి కొండా సురేఖ ప్రత్యేక ప్రార్థనలు

రంజాన్ పండుగ సందర్భంగా వరంగల్‌లోని జెమినీ థియేటర్ వద్ద ఉన్న ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి మంత్రి కొండ సురేఖ, హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, సిరిసిల్ల రాజయ్యలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులందరికీ హృదయపూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు మంత్రి కొండా సురేఖ. ఎన్నికల కోడ్ రావడం వల్ల ప్రభుత్వం తరపున సదుపాయాలు ఏమి చేయలేకపోయామన్నారు. 40 రోజులు ఎంతో నిష్టతో చిన్న నుండి పెద్ద వరకు అందరు ఉపవాసం చేయడం చాలా విశేషమని ఆమె తెలిపారు. మతాలకు, కులాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈరోజు ఒక ప్రత్యేక హోదాలో ఈద్గాకి రావడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అల్లాను స్మరించుకునే అవకాశం రావడం చాలా సంతోషమన్నారు. రంజాన్ పండుగ మన బ్రతుకులలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.

స్వీట్లు పంచిన సీతక్క

మరో వైపు ములుగు జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంత్రి సీతక్క రంజాన్ వేడుకలకు హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు స్వీట్లు పంచుతూ, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు మంత్రి సీతక్క. రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని మంత్రి అన్నారు. మానవీయ విలువలను రంజాన్ పండుగ పెంపొందిస్తుందని మంత్రి వెల్లడించారు.

సానియా ఇంట రంజాన్ వేడుకలు ..

టెన్నిస్ స్టార్ సానియా మీర్జా రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకలలో ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సబర్వాల్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సానియా మీర్జాతో దిగిన లేటేస్ట్ ఫొటోలను ఇన్ స్టా వేదికగా స్మితా సబర్వాల్ పంచుకున్నారు. ఈ పోస్ట్‌కు సానియా మీర్జాతో దిగిన ఫొటోలను షేర్ చేసిన స్మితా సబర్వాల్ ఈద్ ముబారక్ అంటూ విషెస్ తెలిపారు.

ఢిల్లీలో...

దేశ రాజధాని ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా ఈద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు వివిధ మసీదులలో నమాజ్ చేశారు. ఢిల్లీలోని జామా మసీదుకు ముస్లింలు నమాజ్ చేసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఫతేపూర్ మసీదు షాహీ ఇమామ్ మౌలానా ముఫ్తీ ముకర్రమ్ అహ్మద్.. ఈద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశానికి శాంతి, సామరస్యం సమకూరేందుకు ప్రార్థనలు చేయాలని ప్రజలను కోరారు. రంజాన్ వేళ ఫోన్, వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

మార్కెట్లు కిటకిట

ముస్లింలు ఈద్ కోసం పెర్ఫ్యూమ్, క్యాప్స్, డ్రై ఫ్రూట్స్ పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. పాత ఢిల్లీతో పాటు, జామియా నగర్, సీలంపూర్, జాఫ్రాబాద్, నిజాముద్దీన్ సహా ఇతర మార్కెట్లలో రద్దీ పెరిగింది. రాత్రంతా ఇదే పరిస్థితి కొనసాగింది. ఈద్ వేడుకల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

లోయలో పడ్డ బస్సు.. 17 మంది మృతి

టి మీడియా, ఏప్రిల్ 11,కరాచీ:

పాకిస్థాన్‌లో యాత్రికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది. ఈ ఘటనలో 17 మంది యాత్రికులు మృతిచెందారు. మరో 38 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బలోచిస్తాన్ ప్రావిన్సులో జరిగింది. కుజ్‌దార్ జిల్లాలో ఉన్న సూఫీ మసీదు షా నురానీ వద్ద ప్రార్థనలు చేసేందుకు యాత్రికులు బస్సులో వెళ్తున్నారు. అయితే కరాచీకి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతంలో బస్సు ప్రమాదానికి గురైంది. మృతుల కుటుంబాలకు మంత్రి మోషిన్ నక్వీ సంతాపం తెలిపారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల.. బస్సు లోయలో పడినట్లు తెలుస్తోంది. బస్సులో ఉన్నవారంతా సింధ్ ప్రావిన్సులో ఉన్న తట్ట పట్టణానికి చెందిన ప్యాసింజెర్లుగా గుర్తించారు. గాయపడ్డవారిని కరాచీ సివిల్ ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు చెప్పారు.

వారంలో నోటిఫికేషన్

పార్టీల ప్రచారం ముమ్మరం

టి మీడియా, ఏప్రిల్ 11, హైదరాబాద్ బ్యూరో:

వారం రోజుల్లో తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ రాబోతుంది. దీంతో పార్టీల్లో ప్రచారం ముమ్మరం చేశాయి. అభ్యర్థులంతా క్యాంపెయిన్‌లో దూసుకుపోతున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ మొత్తాన్ని చుట్టేస్తున్నారు బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డి. గల్లీ గల్లీ తిరుగుతూ ఓటర్లను ప్రసన్న చేసుకుంటున్నారు. మూడో సారి మోదీ ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తున్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో పర్యటిస్తున్న కిషన్‌రెడ్డి బాగ్‌అంబర్‌పేటలో సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఇక సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో మార్నింగ్ వాక్

వారం రోజుల్లో తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ రాబోతుంది. దీంతో పార్టీల్లో ప్రచారం ముమ్మరం చేశాయి. అభ్యర్థులంతా క్యాంపెయిన్‌లో దూసుకుపోతున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ మొత్తాన్ని చుట్టేస్తున్నారు బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డి. గల్లీ గల్లీ తిరుగుతూ ఓటర్లను ప్రసన్న చేసుకుంటున్నారు. మూడో సారి మోదీ ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తున్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో పర్యటిస్తున్న కిషన్‌రెడ్డి బాగ్‌అంబర్‌పేటలో సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఇక సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో మార్నింగ్ వాక్ చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు.. వెంకట్రాంరెడ్డిపై ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో దుబ్బాకలో ఇచ్చిన హామీని ఇప్పుడు కొందరు రాజకీయం చేస్తున్నారు.. దమ్ముంటే నాతో చర్చకు రండి, సిద్దిపేటలో ఎక్కడైన చర్చకు సిద్ధమంటూ సవాల్ విసిరారు రఘునందన్ రావు వరంగల్‌లో వినూత్న ప్రచార కార్యక్రమాలతో ఉదయాన్నే సందడి చేశారు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్. ఖిలా వరంగల్‌లో క్యాంపెయిన్ చేశారు. వాకర్స్‌తో కలిసి ఆటలు ఆడారు. యోగా చేసి క్రికెట్ ఆడి, సందడి చేశారు ఆరూరి. ఓటర్లను ఆకట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు నేతలు. ఇక కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశాలన్నీ రేవంత్ రెడ్డి తన నివాసంలోనే నిర్వహిస్తున్నారు. అన్ని పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాలపై ఫోకస్ చేస్తున్నారు. తాజాగా ఆయన భువనగిరి సెగ్మెంట్ పై జరిగిన సమావేశానికి హాజరయ్యేందుకు ఆయన హైదరాబాద్ లోని తమ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లారు. భువనగిరిలో పార్టీ ప్రచారానికి నాయకత్వం వహించే బాధ్యతను రాజగోపాల్ రెడ్డికి సీఎం అప్పగించారు. త్వరలోనే రేవంత్ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉంది. ఇక బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచార పర్వంలో దూసుకుపోతోంది. కేటీఆర్ వరుస సమావేశాలు నిర్వహిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థుల్లో జోష్ నింపుతున్నారు.

భారత్, చైనాల మధ్య సుస్థిరమైన, శాంతియుత సంబంధాలు అవసరం

టి మీడియా, ఏప్రిల్ 11, న్యూఢిల్లీ:

భారత్, చైనాల మధ్య సుస్థిరమైన, శాంతియుత సంబంధాలు అత్యవసరమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. శాంతియుత సంబంధాలు ఇరు దేశాలకే కాకుండా ప్రపంచానికి కూడా ముఖ్యమని అన్నారు. దౌటత్య, మిలిటరీ స్థాయి చర్చల్లో నిర్మాణాత్మకంగా, సానుకూలంగా ఉంటే సరిహద్దుల్లో శాంతి నెలకొంటుందని అన్నారు. ఇరు దేశాలు తమ సరిహద్దుల్లో శాంతియుత, ప్రశాంత వాతావరణాన్ని పునరుద్ధరించగలవు, కొనసాగించగలవని ఆశిస్తున్నట్లు తెలిపారు. అమెరికాకు చెందిన న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. క్వాడ్ గ్రూప్ గురించి మాట్లాడుతూ.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా, చైనా దేశాలు అనేక గ్రూపుల్లో సభ్యులుగా ఉన్నాయని అన్నారు. క్వాడ్ ఏ దేశానికి వ్యతిరేకంగా ఉద్దేశించి లేదని, ఎస్‌సిఒ, బ్రిక్స్ సహా ఇతర అంతర్జాతీయ సంస్థల్లానే క్వాడ్ కూడా ఓ సానుకూల ఎజెండాపై పనిచేసే దేశాల సమూహమని అన్నారు. క్వాడ్ సమూహంలో భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు ఉన్నాయి.

పదేళ్ల పాటు సీఎంగా రేవంత్ రెడ్డే..

మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

టి మీడియా, ఏప్రిల్ 11, నల్గొండ:

రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%శా% రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు.

స్కూల్ బస్సు బోల్తా.. ఆరుగురు మృతి

టి మీడియా, ఏప్రిల్ 11,చండీగఢ్ :

హర్యానాలో ఘోర ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. జిఎల్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సు కనీనాలోని ఉన్హాని గ్రామ సమీపంలో బోల్తాపడింది. ఈ ఘటనలో గాయపడిన 12 మంది విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలించామని, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. రంజాన్ సెలవు ప్రకటించినప్పటికీ స్కూల్ పనిచేస్తున్నట్లు వెల్లడించింది. బస్సు అదుపు తప్పి చెట్టును ఢ కొట్టిందని, డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు అనుమానిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఆరేళ్ల క్రితం 2018 తర్వాత బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను పునరుద్ధరించలేదని అన్నారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించామని చెప్పారు.

అరవింద్ కేజ్రీవాల్ కార్యదర్శి తొలగింపు



టీ మీడియా, ఏప్రిల్ 11,బిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన కేసు లో అరెస్టయి జైల్లో ఉన్న దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయన వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్‌ను తాజాగా విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ విజిలెన్స్ వెల్లడించింది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని వైభవ్ కుమార్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, కేజ్రీవాల్‌కు పీఎస్‌గా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం దర్యాప్తులో తేలింది. దీంతో ఆయన్ను తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.“ఈ నియామకంలో అవకతవకలు జరిగాయి. పాలనావ్యవహారాల పరంగా ఇది ఇబ్బందికర పరిణామం. ఎలాంటి ముందస్తు వెరిఫికేషన్ లేకుండా, పూర్వాపరాలను సరిచూడకుండా మంత్రుల వ్యక్తిగత సిబ్బందిని నియమించడం సరికాదు. వైభవ్‌పై నమోదైన అభియోగాలు తీవ్రమైనవి. వాటిపై విచారణ జరుగుతోంది. ఆ వివరాలను పరిగణనలోకి తీసుకోకుండానే పీఎస్‌గా నియమించారు” అని విజిలెన్స్ విభాగం తమ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా.. మద్యం కేసుకు సంబంధించి ఏప్రిల్ 8న వైభవ్ కుమార్‌ను ఈడీ ప్రశ్నించింది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఆయనపై వేటు వేయడం గమనార్హం.

ఈ పరిణామాలపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ పార్టీని సమూలంగా నాశనం చేసేందుకే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని భాజపాను దుయ్యబట్టింది. “మొదట తప్పుడు కేసులో సీఎంను అరెస్టు చేశారు. ఇప్పుడు ఆయన వ్యక్తిగత కార్యదర్శి సహా కేజ్రీవాల్ సిబ్బంది మొత్తాన్ని తొలగించే పని మొదలుపెట్టారు. ఆప్‌ను నాశనం చేయడమే భాజపా ఏకైక లక్ష్యమని మరోసారి స్పష్టమైంది” అని మండిపడింది..

చోరీ కేసు చేదించిన పోలీసులు

టీ మీడియా, ఏప్రిల్ 11,హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎర్రబోడలోని ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసును పోలీసులు చేధించారు. గురువారం ఉదయం 10గంటల సమయంలో దొంగలుపడ్డారని యువతి కేకలు వేసింది. ముసుగులు ధరించిన ఇద్దరు దుండగులు చొరబడి ఇంట్లో ఉన్న రూ.25వేలు అపహరించుకుపోయారని తెలిపింది. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా తోసేసి పారిపోయారని నమ్మించే ప్రయత్నం చేసింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు.. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా.. ఎక్కడా చోరీ జరిగిన ఆనవాళ్లు కనిపించలేదు. దీంతో యువతిని పోలీసులు గట్టిగా నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. ఆమె చెప్పిందంతా కట్టుకథ అని తేలడంతో షాక్ అయ్యారు. ఇటీవల ఆన్‌లైన్ గేమ్స్ ఆడి రూ.25వేలు పోగొట్టుకుంది. ఆ నగదు స్నేహితుల వద్ద నుంచి తీసుకుంది. వారు...డబ్బులు తిరిగి ఇచ్చేయాలని అడగడంతో చోరీ డ్రామాకు తెరలేపినట్టు విచారణలో తేలింది. బీరువాలో దుస్తులు తానే చిందరవందరగా పడేసి గట్టిగా కేకలు వేసినట్టు అంగీకరించిందని పోలీసులు తెలిపారు.

జబ్బార్ ని చిన్నారెడ్డి పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో : అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జబ్బార్ ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. కృష్ణ, రాగి వేణు, చీర్ల జనార్దన్ బాబా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్‌పై దాడి కేసులో ఇద్దరికి జైలుశిక్ష

టీ మీడియా, ఏప్రిల్ 11,గద్వాల:

జిల్లాలో కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు వ్యక్తులకు స్థానిక కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.500 చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే.. బీ కఅష్ణయ్య అనే కండక్టర్ గద్వాల ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నారు. 15 మార్చి 2015న అలంపూర్ నుంచి కర్నూల్‌కు వెళ్తున్న బస్సులో డ్యూటీలో ఉన్నారు. అలంపూర్ వద్ద తాగిన మత్తులో చాకలి శ్రీనివాస్, గోపి బస్సు ఎక్కి డోర్ వద్దే నిల్చని అసభ్యంగా ప్రవర్తించారు. బస్సెక్కే ప్రయాణికులను అసభ్యంగా తాకడం, ఉమ్మివేయడం వంటి విక�అత పనులు చేస్తుండడంతో గమనించిన కండక్టర్ ఇద్దరిని మందలించారు. దాంతో కోపోద్రిక్తులైన ఇద్దరు కండక్టర్‌పై దాడికి పాల్పడ్డారు. తిరుగు ప్రయాణంలోనూ మళ్లీ అదే బస్సెక్కి కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో గద్వాల కోర్టు తీర్పును వెలువరించింది. ఇద్దరిని దోలుషుగా తేల్చింది. ఇద్దరికి రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే సహించమని స్పష్టం చేశారు. దౌర్జన్యాలకు దిగితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్, ఆర్టీసీ అధికారులకు యాజమాన్యం తరఫున అభినందనలు తెలిపారు.

మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్..

- ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి: షర్మిల

టీ మీడియా, ఏప్రిల్ 11, ఆంధ్రప్రదేశ్

జగన్ అంటే మోసానికే బ్రాండ్ అంబాసిడర్ అని, ఆయన పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ప్రజలకు చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏపీ సీఎం జగన్ పై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. జాబు కావాలంటే బాబు రావాలని చంద్రబాబు గతంలో మోసం చేశారని%్శ% ఇప్పుడు జాబు రావాలంటే జగన్ కావాలని జగన్ రెడ్డి ఘరానా మోసానికి తెర లేపారని దుయ్యబట్టారు. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 23 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని గద్దెనెక్కిన వీరు ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, జంబో డీఎస్సీ, ఎపీపీఎస్సీ నుంచి వరుస నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను నమ్మించి నిండా ముంచారని దుయ్యబట్టారు. మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ అవసరాల కోసం వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 2 లక్షల ఉద్యోగాలను ఇచ్చామని చెప్పుకోవడం తప్పు%్శ% గౌరవంగా చెప్పుకునే ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికే వివిధ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని%్శ% ఇది జగన్ మార్క్ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.

ఎమ్మెల్సీ కవితను కస్టడీలోకి తీసుకున్న సీబీఐ

- లిక్కర్ కేసులో విచారించాలన్న సిబిఐ
- జైలులోనే అదుపులోకి

టీ మీడియా, ఏప్రిల్ 11,ఢిల్లీ:

మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితను సీబీఐ కస్టడీలోకి తీసుకుంది. తిహార్ జైలులో ఉన్న ఆమెను అధికారులు ఇవాళ ఉదయం తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఇప్పటికే ఆమె ఈడీ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. గతంలో మద్యం కేసులో గతంలో కవితను హైదరాబాద్ లో సీబీఐ ప్రశ్నించింది. ఆ తర్వాత ఈనెల 6న జైలులో మరోసారి ప్రశ్నించింది.ఈ నేపథ్యంలోనే ఆమెను విచారించాలని నిర్ణయం తీసుకుంది.. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేసి విచారణకు సీబీఐ అనుమతి తీసుకుంది. దీంతో ఆమెను జైలులోనే విచారించేందుకు సన్నాహాలు ప్రారంభించింది.. లేడి కానిస్టేబుల్ సమక్షంలో విచారణ జ జరగాలని, విచారణ అంతా వీడియో తీసి తనకు సమర్పించాలనే కండిషన్ పై కోర్టు సిబిఐకి అనుమతి ఇచ్చింది.

తిరుమల విజిలెన్స్ అదుపులో నకిలీ ఐపిఎస్ అధికారి

టి మీడియా, ఏప్రిల్ 11,తిరుమల:

తిరుమలలో నకిలీ ఐపిఎస్ అధికారి నరసింహారావును తితిదే విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జాయింట్ సెక్రటరీ హోదాలో శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనానికి ఆయన సిఫార్సు లేఖ సమర్పించారు. అతడి వైఖరిపై అనుమానంతో ఈవో కార్యాలయ సిబ్బంది విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వారు నరసింహారావును అదుపులోకి తీసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో విజయవాడ, గుంటూరులోనూ ఆయన ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు.

సికింద్రాబాద్ నుంచి వేసవి ప్రత్యేక రైళ్లు

టి మీడియా, ఏప్రిల్ 11,హైదరాబాద్:

వేసవి ప్రత్యేక రద్దీ నేపథ్యంలో సికింద్రాబాద్ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, సాంత్రాగాఛికు.. కేరళలోని కొల్లంకు ప్రత్యేక రైళ్లు నడిపించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ మేరకు బుధవారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేసింది. సికింద్రాబాద్-సాంత్రాగాఛి(07223) రైలు ప్రతి శుక్రవారం బయల్దేరుతుంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 28 వరకు 11 ట్రిప్పులు వెళుతుంది. ప్రతి శనివారం తిరుగుప్రయాణమయ్యే సాంత్రాగాఛి-సికింద్రాబాద్(07224) ప్రత్యేక రైలు ఏప్రిల్ 20 నుంచి జూన్ 29 వరకు 11 ట్రిప్పులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. రాష్ట్రంలో నల్గండ, మిర్యాలగూడ స్టేషన్లలో ఈ రైళ్లు ఆగుతాయి. గుంటూరు, విజయవాడ, దువ్వాడ, విజయనగరం, భువనేశ్వర్, కటక్, ఖరగ్‌పుర్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. సికింద్రాబాద్-షాలిమార్(07225) ప్రత్యేక రైలు ఏప్రిల్ 15 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం.. షాలిమార్-సికింద్రాబాద్(07226) రైలు ఏప్రిల్ 16 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం బయల్దేరుతాయి. ఈ రైళ్లు కూడా 11 ట్రిప్పులు తిరుగుతాయి. ఈ రైళ్లు రాష్ట్రంలో కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం స్టేషన్లలో ఆగుతాయి. రాయనపాడు, రాజమహేంద్రవరం, దువ్వాడ, భువనేశ్వర్, ఖరగ్‌పుర్, సాంత్రాగాఛి మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

సికింద్రాబాద్-కొల్లం మధ్య రానుపోను 22 ట్రిప్పుల ప్రత్యేక రైళ్లను ద.మ. రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్-కొల్లం(07193) ప్రత్యేక రైలు ఏప్రిల్ 17, 24, మే 1, 8, 15, 22, 29 జూన్ 5, 12, 19, 26 తేదీల్లో బయల్దేరుతుంది. తిరుగుప్రయాణంలో కొల్లం-సికింద్రాబాద్(07194) రైలు ఏప్రిల్ 19, 26, మే 3, 10, 17, 24, 31, జూన్ 7, 14, 21, 28 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఈ రైలు రాష్ట్రంలోని నల్గండ, మిర్యాలగూడ స్టేషన్లలో ఆగుతుంది. గుంటూరు, ఒంగోలు, రేణిగుంట, కాట్పాడి, ఈరోడ్, కోయంబత్తూరు, ఎర్నాకుళం, కొట్టాయం, కాయంకుళం స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

మహిళా మోర్చా పూర్తిస్థాయి కమిటీ

- మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో మహిళా మోర్చా పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఎన్నికకు సంబంధించి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో పూర్తిస్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకుని మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారి గెలుపుకు మహిళా మోర్చా ముందుండి పని చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసేలా లాభార్థి కార్యక్రమంతో ఇంటింట ప్రచారం ప్రారంభించి మహిళామూర్తుల కొరకై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన మహిళా ఉద్యోగులకు 26 వారాల ప్రసూతి సెలవులు,10 కోట్ల మహిళా మూర్తులకు ఉచిత ఉజ్వల సిలిండర్ల పంపిణీ, 12 కోట్ల మంది మహిళలకు సౌచాలయాల నిర్మాణం,బేటి బచావో బేటి పడావో పథకం ద్వారా సుకన్య సమృద్ధి యోజన తో దేశంలో బాలికల జనాభా పెరుగుదల, 8 కోట్ల మంది మహిళామణులకు పక్కా గృహాల నిర్మాణం, పీఎం స్వనిధి పథకం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు, దశాబ్దాలుగా ఓట్ల రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ తొక్కిపెట్టిన చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదంతో చట్టబద్ధత తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసి ప్రధానమంత్రి మోడీ సందేశం తో కూడిన కరపత్రాల పంపిణీ ద్వారా మరొక్కమారు మోడీ ప్రభుత్వం ఏర్పడేలా భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను అధిక మెజార్టీతో గెలిపించేలా ప్రణాళికలు రూపొందించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు రేవంత్ ప్రశంసలు

- రైతులను మోసం చేసిన ట్రేడర్లపై క్రిమినల్ కేసులు
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శి సస్పెండ్

టీ మీడియా, ఏప్రిల్ 11,హైదరాబాద్ :

రైతులను మోసం చేసిన వారిపై జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కేసులు పెట్టించారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను అభినందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'జనగామ వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన ఘటనపై సకాలంలో స్పందించి%్శ% రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించిన%్శ% నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ గారికి నా అభినందనలు' అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్‌లో ప్రశంసించారు.

రైతన్నలను మోసం చేస్తే సహించేది లేదు : రేవంత్

కాగా, ధాన్యం కొనుగోళ్ల అంశంపై సీఎం ట్వీట్ చేశారు. ధాన్యం కొనుగోళ్ల అంశంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్న

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

వనపర్తి ఈద్గా దగ్గర రంజాన్ వేడుకలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి , డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ పండుగ అందరి కుటుంబాలలో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ , మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఓబీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, మైనారిటీ నాయకులు ఖమ్మర్ మియా, అక్తర్, హనీస్, ,మండల అధ్యక్షులు నారాయణ, పెంటన్న,జిల్లా నాయకులు కృష్ణ, రాగి వేణు, మెంటంపల్లి రాములు, పరుశరామ్, వీణాచారీ ,చీర్ల జనార్దన్, జానంపేట నాగరాజు ,భాస్కర్, చంద్రశేఖర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్, ఎన్స్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, బాబా, అసిఫ్, ప్రవీణ్ రెడ్డి, దిలీప్,గడ్డం వినోద్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్షయ్, బొడ్డుపల్లి నరసింహ, చరణ్, సందీప్, నాగార్జున, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

టీ మీడియా, ఏప్రిల్ 11, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో రంజాన్ పండగను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలతో గడిపిన ముస్లింలు దీక్షలను విరమించి పండుగను జరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి, చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గతించిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈద్గా వద్ద మౌలానా ప్రార్థనలు చేయించి, రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు.

దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

మహత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పార్టీ వర్గాలతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, జాత్రూనాయక్,నాగన్న యాదవ్, ఉంగలం. తిరుమల్, నీలస్వామీ,జనంపేట.శ్రీను, జోహెబ్ హుస్సేన్,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి, చిట్యా ల.రాము, వెంకటేష్, కడెం.శేఖర్,శంకర్ నాయక్, మైనారిటీ సోదరులు గులాం హుస్సేన్ బాబమియ్య ,స్టార్.రహీమ్ హరిఫ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఈద్గ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం మత పెద్దలు

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్న ముస్లిం నేతలు రంజాన్ నెల మొత్తం ఉపవాస దీక్ష చేస్తూ ఆ అల్లాను స్మరిస్తూ ఎంతో నియమ నిష్ఠలతో ప్రత్యేకంగా జరుపుకుంటారు. అనంతరం ఈద్గ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు రాష్ట్ర కార్మిక శాఖ కేశం, నాగరాజు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా,పురపాలక చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, పలువురు రాజకీయ ప్రముఖులు ఈద్గ దగ్గరకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వైస్ చైర్మన్ ఎనుముల విజయ్ భాస్కర్ రెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, తులసి రాజ్, రాయచూర్ పరమేష్, నల్గొండ శీను, రామ లక్ష్మారెడ్డి, అనిల్ గౌడ్, ఎస్టిడి శ్రీను, సాయి రాఘవ, రఘు గౌడ్ , ముస్లిం మైనార్టీ సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలె

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలె వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలె బలహీన వర్గాల అభివృద్ధి కోసం, సామజిక చైతన్యం కోసం ఎంతో కృషి చేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు సతీష్ మాదిగ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఓబీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, మైనారిటీ నాయకులు ఖమ్మర్ మియా, అక్తర్, హనీస్, ,మండల అధ్యక్షులు నారాయణ, పెంటన్న,జిల్లా నాయకులు కృష్ణ, రాగి వేణు, రామేశ్వర్ రెడ్డి, పాండురావు, మెంటంపల్లి రాములు, పరుశరామ్, వీణాచారీ ,చీర్ల జనార్దన్, జానంపేట నాగరాజు, వెంకటేష్,భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్, ఏన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, బాబా, అసిఫ్, ప్రవీణ్ రెడ్డి, దిలీప్,గడ్డం వినోద్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్షయ్, బొడ్డుపల్లి నరసింహ, చరణ్, సందీప్,నాగార్జున, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టి బొమ్మ తగలబెట్టిన 8 మందిపై కేసు

టీ మీడియా, ఏప్రిల్ 11,పెద్దపల్లి :

సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ తగలబెట్టిన 8 మందిపై కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి ఎంపీ టికెట్ 80 లక్షల మంది జనాభా ఉన్న మాదిగలకు కాకుండా మాలలకు కేటాయించినందుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ తగలట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఘటనలో 8 మంది పై కేసులు నమోదు చేసినట్లు కొయ్యూరు ఎస్ఐ నరేష్ తెలిపారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాదిగ కులానికి చెందిన మేధావులు, విద్యార్థులు మండి పడుతున్నారు. అటు అసెంబ్లీ, ఇటు పార్లమెంట్ సీట్ల కేటాయింపులో మాదిగలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో అధిక శాతం ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడంతో పలు చోట్ల రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు.

ముస్లిం సోదరుని ఆతిథ్యం స్వీకరించిన కాంగ్రెస్ ఎంపీ

- ఇస్నాపూర్- ముత్తంగి క్రాస్ రోడ్‌లో అభిమాని ఇంటికి వెళ్లిన నీలం మధు

టీ మీడియా, ఏప్రిల్ 11, ఇస్నాపూర్ :

ఇస్నాపూర్ ముత్తంగి క్రాస్ రోడ్ కు చెందిన అభిమాని సోఫియన్ ఆహ్వానం మేరకు గురువారం మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అతని ఇంటికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా అభిమాని కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షేర్ కుర్మా సేవించి, భోజనం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, అశోక్,ఎండీ మునీర్ ఉద్దీన్ ఎండి గౌస్ ఉద్దీన్, మదష్టల్ సోఫియాన్, సబీల్, షారుఖ్, సోహైల్, అహ్మద్, జహంగీర్, సమీర్, ఇమ్థియాజ్, నసీర్, యాసీన్, మజర్, సాబెర్, సక్లైన్ మోయిన్, అస్లాం, బాద్ షా తదితరులు ఉన్నారు.

అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలకు సన్మానం

- ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈద్గా దగ్గర పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలకు ఐక్యవేదిక సభ్యునికి శుభాకాంక్షలతో పాటు సన్మానం. రంజాన్ పండుగ పర్వదినాన ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఐక్యవేదిక సబ్యుడు టీజేఎస్ ప్రదాన కార్యదర్శి షఫీ కి, ముస్లిం మత పెద్ద అన్వర్ మౌలానా సాబ్ కు పవిత్ర మైరూమా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాగర్ కర్నూలు ఇంచార్జ్ బి. రాములు, ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎర్ర శీను, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళితర సంఘ రాష్ట్ర నాయకులు గండు శివ, నాగవరం వెంకటేష్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, మైనార్టీ నాయకులు వహీద్, స్టార్ రహీమ్, ఖాదర్ షా నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తాం

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

ఈనెల 9 రాత్రి వనపర్తి సూర్య చంద్ర స్కూల్ రోడ్డు నందు గోపాల్ ముదిరాజ్ ఇంటిలో ఫ్రీజు కరెంటు సర్కులరీ ఐ ఫ్రిజు పేలి ఇంట్లో వాటర్ ఫిల్టర్ అనేక విలువైన వస్తువులు దగ్ధమై మూడు లక్షల ఆస్తి నష్టం జరిగింది. తృటిలో గ్యాస్ సిలిండర్ పేలి కుండ ప్రమాదం తప్పింది. భార్యా పిల్లలు ఉన్నారు. గురువారం రోజు మధ్యాహ్నము ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తెలుసుకొని ఆ ఇంటిని పరిశీలించారు. జరిగిన ప్రమాదం చాలా పెద్దదని ముగ్గురు ప్రాణాలు నుంచి బయటపడ్డారని భయపడవద్దని ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని వారికి ధైర్యాన్ని చెప్పారు. వనపర్తి తాసిల్దార్ కి ఫోన్ చేసి వెంటనే పంచనామా చేసి జరిగిన ఆస్తి నష్టం అంచనా వేసి రిపోర్ట్ తయారు చేయాలని వారిని కోరారు. వారి వెంట మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కిరణ్, కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్ధన్, భాస్కర్, రాగి వేణు, బాబా, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

నరేష్ గౌడ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 33వ వార్డుకు చెందిన బాధగాని.నరేష్ గౌడ్ బి.ఆర్.యస్ నాయకులు ఇటీవల ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వచ్చి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలి అని అండగా ఉంటానని అన్నారు. మెరుగైన వైద్యం కోసం సహకరిస్తానని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగలం. తిరుమల్,గంధం.పరంజ్యోతి, గిరి, జోహేబ్ తదితరులు ఉన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

- ఎంపీపీ రవీందర్ గౌడ్

టీ మీడియా, ఏప్రిల్ 11, జిన్నారం :

మండలం శివానగర్ గ్రామంలో రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన రంజాన్ పండుగ విందు కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ సోలక్ పల్లి మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నాయకులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇలాగే కులమతాలకు భేదాభిప్రాయాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శివానగర్ మాజీ సర్పంచ్ పూజారి రాజు మహేష్ గౌడ్ నర్సింలు రాము పొట్ట సుధకర్ రవీందర్ బండమీద శీను శ్రీరాములు కృష్ణారెడ్డి గోపాల్ రెడ్డి సాజిత్ బాల్ రాజ్ మైనార్టీ సోదరులు నాయకులు పాల్గొన్నారు.

పూలే ఆశయం సాధనకు కృషి చేద్దాం

- జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

టీ మీడియా, ఏప్రిల్ 11,పెద్దపల్లి:

మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్ర, వారు సాధించిన విజయాలు, మంచి సమాజం ఏర్పాటు కోసం వారు చేసిన కృషి అందరికీ తెలియాలని జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతామన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని అదనపు కలెక్టర్ తెలిపారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలన్నారు.మహనీయుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని, సమాజంలో ఉన్న దురాచారాలు తొలగించేందుకు మహనీయులు తీవ్ర కృషి చేశారని, నవ సమాజ నిర్మాణం కోసం మహనీయులు చూపిన బాటలో మనమంతా నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మద్దతు పూర్తిగా కాంగ్రెస్ కే

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు
- తెలంగాణ దండోరా వ్యవస్థాపక నాయకులు సతీష్ మాదిగ

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కే అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ దండోరా వ్యవస్థాపక నాయకులు సతీష్ మాదిగ అన్నారు. గురువారం నంది హిల్స్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఏడుపుతో మోదీ అంగి తడిసింది. కానీ మోడీ గుండె మాత్రం కరగలేదు.డా.మల్లు రవి ని సబండ వర్గాలు కలసి భారీ మెజార్టీతో గెలిపించాలి అన్నారు. మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వాలనుకుంటున్నాం మందకృష్ణ మాదిగ మరి బీఆర్ఎస్ పార్టీ ఇచ్చింది కదా మరి వారికి మద్దతు ఇవ్వచ్చు కదా అన్నారు. కానీ వారు మాదిగల కోసం కాకుండా బిజెపి కోసం పనిచేస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ అంటే 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగానికి మారుస్తాను అని గొప్పలు చెప్పుకుంటున్న పరిస్థితుల్లో 400 నుండి 4 సీట్లు కూడా రావచ్చని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ మాదిగ జోష్యం చెప్పాడు. డాక్టర్ మల్లు రవి 1991 నుండి 98 వరకు నాగర్కర్నూల్ పార్లమెంటులో ఎంపీగా పనులు చేసి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అలాంటి వ్యక్తిని మరో పారి అవకాశం ఇచ్చి నాగర్కర్నూల్ పార్లమెంటు నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత అన్ని సామాజిక వర్గాల నుండి ఆన్న వర్గాలకు బాధ్యత ఉందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం వర్గీకరణతో మాదిగలను మభ్యపెడుతున్నదని అందులో మందకృష్ణ మాదిగ మోసపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా వర్గీకరణ పై బిజెపి దేశ ప్రధాని నరేంద్ర మోడీకి చిత్తశుద్ధి ఉంటే 2014 నుండి 2023 వరకు పది సంవత్సరాలుగా కేంద్రంలో ప్రభుత్వం ఉన్న ఎందుకు వర్గీకరణ బిల్లును అమలు చేయలేదని ప్రశ్నించారు. వర్గీకరణ పేరుతో మాదిగలను మోసం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ నరేంద్ర మోడీ చేస్తున్న మోసాన్ని గ్రహించి మాదిగలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్వయ న్యాయం జరుగుతుందని భావించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా అధికారులు ఉన్న టిఆర్ఎస్ పార్టీ మొదటగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితనే ముఖ్యమంత్రి చేస్తానని మరియు కేసీఆర్ నేటికు కూడా దళితులను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్య నాయకులు పాల్గొని మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి అని అన్నారు .

జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రసాద్
- మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జయరాం

టీ మీడియా, ఏప్రిల్ 11, మహానంది:

సామాన్యుడిగా మొదలై, సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రసాద్,మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజులపల్లె జయరాంలు పెర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే అని,భావి తరాలకు సైతం మార్గదర్శకుడని గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని, జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, అన్సర్, రంగనాయకులు, మాబాష, ఇర్ఫాన్, చాంద్, షరీఫ్, సలీమ్, షర్ఫుద్దీన్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్నఎమ్మెల్యే

- నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడాలని అల్లాను వేడుకున్నా

టీ మీడియా, ఏప్రిల్ 11, పెద్దపల్లి :

ముస్లింల అత్యంత పవిత్ర పర్వదినం రంజాన్ వేడుకలు పెద్దపల్లిలో గురువారం చందపల్లి ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న, పెద్ద నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడాలని అల్లాను వేడుకున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్, నూగిల్ల మల్లయ్య, బూషణవేణ సురేష్ గౌడ్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్, తిరుపతి రావు, ఆరె సంతోష్, దేవరకొండ రాజు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

టీ మీడియా, ఏప్రిల్ 11, గోదావరిఖని ప్రతినిధి:

ముస్లింల పవిత్ర మాసమైన రంజాను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు గురువారం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని పలు మసీద్ ఈద్గా లలో ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి, ఆయన మాట్లాడుతు తనను ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించారని, ఈ అవకాశం ఇచ్చిన మీకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. తన జీవితంలో గుర్తుండిపోయే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా పనులు చేపించే బాధ్యత తనపై ఉన్నదని మైనార్టీ సోదరులకు ఉపయోగా పడే విధంగా ఈద్గా చుట్టుపక్కల ప్రహరీ గోడ నిర్మాణం చేపిస్తానని, అదేవిధంగా మైనార్టీ సోదరులకు శుభకార్యాలు జరిపించుకునేందుకు వీలుగా షాది ఖానా నిర్మాణం చేపిస్తానని, అదేవిధంగా గుసుల్ ఖానా కూడా నిర్మాణం చేపించి, ముస్లిం సోదరులకు మరిన్ని ఉపయోగపడే విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు తన వంతు సాయ శక్తుల నిరంతరం కృషి చేస్తానని, తనకు అవకాశం ఇచ్చిన మీకు జీవితాంతం రుణపడి ఉంటానని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా నెలరోజులుగా పవిత్ర దీక్షతో ఉపవాసం చేపట్టి గురువారం పండగ,నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులందరికీ అల్లా గొప్ప దువా ఎల్లవేళలా మీ కుటుంబ సభ్యులపై ఉండాలని, నిండు నూరేళ్లు ఎలాంటి కష్టనష్టాలు లేకుండా, సుఖవంతమైన జీవనం పొందాలని మీతో పాటు ఎమ్మెల్యే కూడా ఆ అల్లాను ప్రార్థిస్తున్నానని, సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాటు మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు, ప్రజలు ధరలు పాల్గొన్నారు.

పెరిగిన బంగారం, వెండి ధరలు

టి మీడియా, ఏప్రిల్ 11, హైదరాబాద్ బ్యూరో:

బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయే తప్ప తగ్గట్లేదు.. ఇక వెండి ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి.. నిన్నటి ధరలతో పోలిస్తే గురువారం మార్కెట్ లో ధరలు భారీగా పెరిగాయి.. తులం బంగారం పై 10 రూపాయలకు పైగా పెరగ్గా, కిలో వెండి పై 100 కు పైగా పెరిగింది.. ఈరోజు హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,110 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,120 ఉంది.. వెండి ధరలు కిలో రూ.89,100 ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,120 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,110 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,120 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,060 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,160. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ..66,260 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.72,270 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.66,110, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.72,120 లుగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఇవే ధరలు కొనసాగుతున్నాయి..ఇక వెండి విషయానికొస్తే.. బంగారం పెరిగితే, వెండి భారీగా తగ్గింది .. చెన్నై లో 89,100, ముంబైలో 85,600, ఢిల్లీలో 85,600, బెంగుళూరు లో 84,100,అదే విధంగా హైదరాబాద్ లో 89,100 వద్ద కొనసాగుతుంది..

భారత దేశపు గొప్ప సంఘ సంస్కర్త జ్యోతి బాపూలే

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

భారత దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి బాపులే అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి పట్టణంలోని రేడియంట్ హై స్కూల్ లో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ 22 సంవత్సరాల వయసులో అన్యాయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన పోరాట యోధుడు జ్యోతీ బాపూలే అని అన్నారు. సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన దార్శనికుడు మహాత్మా జ్యోతి బాపూలే అని పేర్కొన్నారు. అంతేగాక అక్షర జ్ఞానం అందరికీ కావాలని ముఖ్యంగా స్త్రీలు చదువుకుంటేనే వ్యవస్థ అభివృద్ధి పథంలో పయనిస్తుందని వారికోసం పాఠశాలలను ఏర్పాటు చేశారనీ శంకర్ గౌడ్ గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలనీ ఆయన ఆకాంక్షించారు. ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు జనజ్వాల, బండారు శ్రీనివాస్,గంధం నాగరాజు,చిన్నమ్మ థామస్,శ్రీ లక్ష్మి,రాజా రామ్ ప్రకాష్, దేశ్ రాములు యాదవ్, భరత్, నందిమల్ల రాములు,గంధం రాజు,రామ్మోహన్ చారి తదితరులు పాల్గొన్నారు.

మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి ఎంపీ బరిలో నిలిచిన డాక్టర్ మల్లు రవి ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఏడు నియోజకవర్గాల నుంచి భారీ మెజారిటీతో గెలిపిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్లో గల తన క్యాంపు కార్యాలయంలో ఎన్నికల బ్రోచర్ను విడుదల చేసి విలేకరులతో మాట్లాడారు. నవంబర్లో జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు ఎలా కష్టపడ్డారో నేడు నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కూడా అలాగే ప్రయత్నించాలని మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మల్లు రవి ఎంపీగా గెలవడం, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ఆయన అన్నారు. మల్లు రవి ఎంపీగా గెలవడంతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పనులు సైతం మనకు నిరాటంకంగా కొనసాగుతాయని, రైల్వే లైన్ ఫారెస్ట్ యూనివర్సిటీ లాంటి ఎన్నో కార్యక్రమాలను మనం చేపట్టవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్ మాదిగ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావు పూలే కు దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పక్కన అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, మండల యువజన అధ్యక్షులు రవి కిరణ్, ఖిల్ల ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ ఈ గోపాల్పేట్ సాయి చరణ్ రెడ్డి, చీర్ల శేఖర్, మనీగిళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరి సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు

- పట్టణ అధ్యక్షుడు బచ్చురాము

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

ముస్లిం సోదరి సోదరులందరి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను వనపర్తి జిల్లాలోని ముస్లిం ఈద్గా దగ్గర అందరూ ఆనందముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరము జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం లు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇంటిలిపాధి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అని సేవలను మించిన మానవ సేవ అత్యునతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకికవాదమునకు, మతసమరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు.ముస్లిం పవిత్ర గ్రంధము ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ మాసములో ముస్లింలు అనుకరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షనతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్ర పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి అని అన్నారు. మైనార్టీల అభ్యునతికి భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ప్రభుత్వము అత్యంత ప్రాధాన్యము ఇస్తుందని, అందుకే మైనార్టీల సంక్షేమనికి బడ్జెట్ కేటాయింపులను సబ్కా సాత్ సబ్కా వికాస్ క్రింద నరేంద్ర మోడీ మైనారిటీలకు దేశంలో పెద్దపీట వేసినారు వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగింది పిఎం విశ్వకర్మ క్రిందమైనారిటీలకు లక్ష రూపాయల నుండి మూడు లక్షల వరకు అన్ని రాష్ట్రాలలో ఇవ్వడం జరిగింది. త్రిబుల్ తలాక్ ఇవ్వడం భారత దేశంలో పాకిస్తాన్ వచ్చిన టెర్రరిస్టుల నుండి ముప్పు ఏర్పడింది వారికి మాత్రమే బిజెపి వ్యతిరేకం భారతదేశంలో ఉన్న మైనార్టీ సోదరులు భాయ్ భాయిగా ఉన్నారు కొన్ని రాజకీయ పార్టీలు బిజెపికి మైనార్టీ సోదరులకు మధ్య చిచ్చు పెడుతున్నారు. కేంద్రంలో ఎన్నో మైనారిటీ సోదరులకు ఎన్నో పథకాలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రము సుభిక్షముగా ఉండాలని, ప్రజలంతా కలసి మెలసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, వనపర్తి పట్టణ బిజెపి రాజు ఎద్దుల పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం..

- ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

టీ మీడియా, ఏప్రిల్ 11,అచ్చంపేట:

మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలో అంబేద్కర్ కూడలి వద్ద జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రం పఠానికి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ%%% వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్‌గా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నేత మోపతయ్య గోపాల్ రెడ్డి, రాజేందర్, కౌన్సిలర్ శ్రీనివాసులు, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- ఘనంగా పూలే జయంతి వేడుకలు

టీ మీడియా, ఏప్రిల్ 11, చిట్కుల్ :

మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శనీయుడని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీస్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వ్యవస్థ, అణగారిన కులాలకు విద్యను అందించడంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. అలాగే అణగారిన వర్గాల అభివృద్ధి, వారి రాజకీయ న్యాయం అందించడానికి నిరంతరం పోరాటం చేశారన్నారు.

పోస్టర్ విడుదల చేసిన చిన్నారెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గంలో డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో గురువారం ఇంటి దగ్గర దేవుని సతీష్ మాదిగ నాగర్ కర్నూల్ పార్లమెంట్ మల్లురవి అభ్యర్థి గెలుపు పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ మల్లు రవి ని గెలిపించి సోనియా గాంధీ రాహుల్ గాంధీ కి బహుమతి గా పంపిస్తామని చెప్పడం జరిగింది. అందులో భాగంగా భారతదేశ ప్రజలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారు అని చెప్పడం జరిగింది. అలాగే దేవుని సతీష్ మాదిగ మాట్లాడుతూ గతంలో మాదిగలకు అవకాశం ఇచ్చిండ్రు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాలలకి ఇవ్వడం జరిగింది. మల్లు రవి భారీ మెజార్టీతో గెలుస్తాడని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మెంటే పల్లి రాములు, కొంకి వెంకటేష్, బి కృష్ణ, ఎరుకల ఎల్లయ్య, గొర్ల జాను జానంపేట, నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా రంజాన్ పండగ వేడుకలు

- ముస్లిం లకు ఈద్ ముబారక్ చెప్పిన ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు
- మేఘారెడ్డి, చిన్నారెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాలో గురువారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలో ని ముస్లిం లు నూతన వస్త్రాలను ధరించి ఊరేగింపుగా ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు చేశారు. వనపర్తి పట్టణంలో వేలాది మంది ముస్లింలు ఈద్గా దగ్గర కు భారీగా తరలి వెళ్లారు. వివిధ పార్టీలకు చెంది

ఘనంగా " పూలే" జయంతి వేడుకలు

టీ మీడియా, ఏప్రిల్ 11, గోదావరిఖని ప్రతినిధి:

జీడికే వన్ సి ఎస్ పి లో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలలను పురస్కరించుకొని సిఎస్పిలో ఐఎన్టీయూసీ నాయకులు పుట్ట రమేష్, మురళి అధ్యక్షతన గురువారం ఘనంగా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ నాయకులు బత్తుల పోశం పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే దంపతులు మనందరికీ ఆదర్శమనిఅన్నారు. ఆ రోజుల్లోనే సామాజిక అసమానతలను మరియు సూదురులపై జరిగిన వివక్షత కోసం పోరాడి, విద్య యొక్క గొప్పతనాన్ని తెలియజేశారని, తెలిపారు. విద్యా లేకుంటే విజ్ఞానం లేకుండా పోతుందన్నారు విజ్ఞానం లేకుంటే చైతన్యం లేకుండా పోతుందని అన్నారు. చైతన్యం లేకుంటే నైతికత ఉండదు, నైతికత లేకుంటే ఐక్యత ఉండదు, ఐక్యత లేకుంటే ప్రజలు అణచివేతకు గురవుతారని, ఇదంతా విద్య యొక్క గొప్పతనం అని, ఆ మహానుభావుని మాటలు గుర్తు చేశారు. ఇలా మనం వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, రాజేశ్వరరావు, జయశంకర్, లక్ష్మయ్య, మొగిలి, సమ్మయ్య, విక్రమ్, రాజ్ కుమార్, సారంగపాణి, శ్రీనివాస్,సిద్దిరాజు,రవీందర్, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల మధ్య పూలే జయంతి వేడుకలు

టీ మీడియా, ఏప్రిల్ 11, చిన్నంబావి: చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామం లో ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యం లో సంఘ సంస్కర్త సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతి బా పూలే 198 వ జయంతి ని ఉపాధి హామీ కూలీలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన దేశం లోని కుల వ్యవస్థ పై ధ్వజ మెత్తి కులాల దుమ్ము దులిపేసిన మొదటి ఉద్యమకారుడు జ్యోతి బా పూలే,అని అన్నారు. కులం పేరు తో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల కు ఆత్మస్థైర్యం కల్పించిన మహనీయుడని అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, శివ,నారాయణ రావు,లోంక ధర్మారెడ్డి,కుమ్మరి రాజు, సహదేవుడు,గడ్డం శ్రీనివాసులు, ఉపాధి హామీ కూలీలు బీచ్చమ్మ,శాంతమ్మ, విజయలక్ష్మి, భవిత,ఊర్మిళ,తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య మహారాజ్ మాట్లాడుతూ 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా అజ్ఞానం అనే బావిలో ఉన్నంతకాలం ఆత్మగౌరమనే ఆలోచన ఉత్పన్నం కాదు అని జ్యోతిరావు పూలే సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే విద్య లేక 90% అనగారిన వర్గాలు బానిసలు అయ్యారని, సమానత్వ సాధన కోసం సమ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేసిన బడుగు బలహీన వర్గాల సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఆంజనేయులు, వెంకటయ్య, బలరాం, మన్యం, సుధాకర్, బలరాం, కురుమన్న, రామకృష్ణ, అశోక్, సాయి కుమార్, ఈశ్వర్ ఈ కార్యక్రమానికి సంఘీభావంగా పల్లవి, గోపాలకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ ట్యాంకర్ కు తృటిలో తప్పిన ప్రమాదం

టీ మీడియా, ఏప్రిల్ 11,జోగులాంబ గద్వాల : పెట్రోల్ ట్యాంకర్ కు తృటిలో తప్పిన ప్రమాదం. కాలువ పై ఉన్న కల్వర్టు విరిగి ఇరుక్కుపోయిన పెట్రోల్ ట్యాంకర్. వివరాలకు వెళితే.. హైదరాబాదు నుంచి గద్వాలకు ఆర్టీసీ పెట్రోల్ బంకు వస్తున్న 12 వేల లీటర్ల లోడుతో వస్తున్న పెట్రోల్ ట్యాంకర్ గద్వాల్ చేరుకోగానే పెట్రోల్ ట్యాంకర్ డ్రైవర్ కు దారి తెలియక పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఇరుకు రోడ్ లో రాజీవ్ మార్గ్ నుంచి ఎస్సీ హాస్టల్ రూట్ లో రావడం జరిగింది. 100 మీటర్ల దూరంలో ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో ఒక కాల్వపై వస్తున్న పెట్రోల్ ట్యాంకర్ బరువుకి కల్వర్టు విరిగి పెట్రోల్ ట్యాంకర్ అందులో ఇరుకపోవడం జరిగింది. డ్రైవర్ గమనించకపోవడంతో పెట్రోల్ ట్యాంకర్ కు పెద్ద ప్రమాదం తప్పింది. కల్వర్టు లో ఇరుక్కుపోయిన పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడి ఉంటే పక్కనే పెట్రోల్ బంకు ఉండడంతో పెద్ద ప్రమాదం జరిగేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. కల్వర్టులో ఇరుక్కుపోయిన పెట్రోల్ ట్యాంకర్ ని క్రేన్ సహాయంతో సురక్షితంగా బయటికి తీశారు. మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులు ఈ కల్వర్టును సరిచేసి అక్కడ స్పీడ్ బ్రేకర్ వేసి భారీ వాహనాలకు దారి లేదని బోర్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

వెజిటేబుల్ మార్కెట్ ప్రారంభించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, బొల్లారం : బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏర్పాటు చేసిన వెజిటేబుల్ మార్కెట్'ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి గారితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... పారిశ్రామికవాడలో అన్నివేళలా కూరగాయలు దొరికేలా మార్కెట్ ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు సరసమైన ధరలలో అమ్మకాలు జరపాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను మార్కెట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి స్థానిక నాయకులు రాజ్ శేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాజు, వెంకటయ్య రాజ్ గోపాల్ రవితేజ దిగంబర్ భాస్కర్ సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం జరిగిన షాపులను పరిశీలించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

- డా. జిల్లేల చిన్నారెడ్డి

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో : పెబ్బేరు పట్టణ కేంద్రంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్న తరుణంలో డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి విస్తారంగా దొంగతనం జరిగిన షాపులను పరిశీలించి, షాపు యజమానులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షాపు యజమానులకు భరోసాను కల్పిస్తూ ధైర్యంగా ఉండాలని విలువైన వస్తువులు షాపులో కాకుండా తమ ఇళ్లల్లో భద్రపరుచుకోవాలని సూచించడం జరిగింది. దొంగతనం చేసిన దొంగలను వెంటనే పట్టుకునే విధంగా పోలీసులతో మాట్లాడతానని తెలిపి వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది డైలీ రిజిస్టర్ లను తదితర రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది పోలీస్ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం పరచడం జరిగింది. వనపర్తి నియోజకవర్గంలో పెద్ద పట్టణమైన పెబ్బేరు కేంద్రంలో ఇటువంటి సంఘటనలు తరచూ జరగడం పెబ్బేరు పోలీస్ వ్యవస్థకు తీవ్రని మచ్చ అని ఈ వైఖరిని వీడి ప్రజలకు రక్షణ భరోసాన్ని కలిగించాలని పోలీస్ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్, పెబ్బేరు పట్టణ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన

- టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్

టీ మీడియా, ఏప్రిల్ 11, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం వనపర్తి పట్టణంలోని ఈద్గా మసీదు దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ నాగన్న యాదవ్,పార్టీ ఉపాధ్యక్షులు నీలస్వామి, జానంపేట శ్రీనివాసులు, జాత్రు నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి, పార్టీ నాయకులు ఎర్ర శీను, వజ్రాల రమేష్, జగదీష్, వెంకటేశ్వర్లు, తోట శ్రీను తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న,
స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో
పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల
ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
T MEDIA
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
T MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy,
Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్
పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం)కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :.....
ప్రస్తుత నివాసం :.....చదువు :.....
సెల్ నెంబర్ :.....